

నరసాపురంలో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ నాగరాణి

పాలిసెట్ ప్రశాంతం

93.4 శాతం హాజరు.. 572 మంది గైర్హాజరు

తాడేపల్లిగూడెం/తణుకు/నరసాపురం రూరల్, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి):పాలి సెట్ ప్రశాంతంగా జరిగింది. జిల్లావ్యాప్తంగా శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 26 కేంద్రాల్లో నిర్వహించారు. 8,724 మంది విద్యార్థులకు 8,152 మంది హాజరయ్యారు. వీరిలో బాలురు 4,651, బాలికలు 3,501 మంది ఉన్నారు. 572 మంది గైర్హాజరయ్యారు. హాజరు 93.4 శాతం వుందని పాలిసెట్ జిల్లా సమన్వకర్త డి. ఫణిప్రసాద్ వెల్లడించారు. విద్యార్థులు ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడలేదన్నారు. తాడేపల్లిగూడెం నాలుగు, తణుకు పది, భీమవరం ఎనిమిది, నరసాపురంలో నాలుగు కేంద్రాల్లో పరీక్షలు విజయవంతంగా నిర్వహించిన సిబ్బందికి కలెక్టర్ నాగరాణి అభినందనలు తెలిపారు. నరసాపురం స్వర్ణాంధ్ర కేంద్రంలో ఆమె తనిఖీ చేశారు.



డీసీ రమేశ్‌బాబు, పక్కన ఏసీ సూర్యప్రకాశ్ సమీక్ష

ఆలయ భూములపై ప్రత్యేక దృష్టి

భీమవరంటౌన్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి):దేవదాయ శాఖ ఆలయాలు, సత్రాలు, ధార్మిక సంస్థల భూములను పరిరక్షించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామని డిప్యూటీ కమిషనర్ డీఎల్వీ రమేశ్‌బాబు తెలిపారు. శనివారం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంలో ఆలయాల ఈవోలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. రెవెన్యూ రికార్డులు, ఆలయ రికార్డుల్లో నమోదైన ఆస్తుల వివరాలు, సర్వే నెంబర్లు సక్రమంగా ఉన్నాయా ? లేదా ? పరిశీలించి ఒక నివేదిక తయారు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 20 మండలాల్లో 700 ఎకరాల రికార్డులను పరిశీలించినట్లు చెప్పారు. దీనిపై మంగళవారం దేవదాయ కమిషనర్‌తో సమీక్ష ఉందని వివరించారు. పెండింగ్‌లో వున్న దేవాలయాల ఈవోలతోను, ఎంఈవోలతో మాట్లాడి ఆలస్యానికి కారణాలను తెలుసుకున్నారు. సోమవారంలోగా పూర్తి చేయాలన్నారు. అసిస్టెంట్ కమిషనర్ సూర్యప్రకాశ్, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు ఉన్నారు.



నారాయణరాజు విగ్రహాన్ని అవిష్కరించిన కేంద్రమంత్రి వర్మ

నారాయణరాజు విగ్రహావిష్కరణ

భీమవరం టౌన్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి):స్వాతంత్ర్య సమరయోధులు దంతులూరి నారాయణరాజు గొప్ప సంకల్ప జీవి, కృషీవలుడని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ కొనియాడారు. భీమవరం జేపీ రోడ్డులోని కాటన్ పార్కు వద్ద ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఎంపీ పాకా సత్యనారాయణ, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజుతో కలిసి శనివారం ఆవిష్కరించారు. విగ్రహ దాత కొత్తపల్లి రంగరాజు, దంతులూరి కోటిరాజు, దంతులూరి గోపి, డీఎన్నార్ కళాశాల అధ్యక్షుడు గోకరాజు వెంకట నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.




గోవిందా.. గోవిందా..

ద్వారకాతిరుమల చిన వెంకన్న క్షేత్రం ఆదివారం నుంచి మే మూడో తేదీ వరకు నిర్వహించే దివ్య బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని ఆలయం విద్యుత్ కాంతులతో మిరుమిట్లు గొలుపుతోంది. పశ్చిమ గోదావరి జిల్లా కాళ్లకూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం నుంచి తిరు కల్యాణ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.
ద్వారకాతిరుమల/కాళ్ల



ధ్యానయోగం

- మానసిక ఆరోగ్యం కోసం ధ్యాన కేంద్రాలు
- వేసవిలో ఉచితంగా శిక్షణ



■ 7లో..

స్తంభించిన జలజీవన్

- బకాయిలు ఇవ్వాలంటూ కాంట్రాక్టర్ల డిమాండ్
- గ్రామాల్లో పనుల నిలిపివేత
- జిల్లాలో రూ.45 కోట్ల బిల్లులు పెండింగ్



(భీమవరం-ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో మంచినీటి సౌకర్యాల పెంపుదలతోపాటు ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం జలజీవన్ మిషన్ పథకాన్ని అమలుచేస్తోంది. పల్లెల్లో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇచ్చే ఉద్దేశంతో కొత్త పైప్‌లైన్లు వేస్తున్నారు. ప్రభుత్వం నుంచి బిల్లులు మంజూరు కాలేదంటూ కాంట్రాక్టర్లు పనులు నిలిపివేశారు. గోదావరి జలాలను శుద్ధి చేసి నేరుగా గ్రామాలకు పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం జల జీవన్ మిషన్‌లో రెండు ప్రాజెక్టులు చేపడుతున్నారు. గోదావరి నుంచి గ్రామాలకు పైప్‌లైన్ ద్వారా నీటిని అందించే వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టును రూ.1400 కోట్లతో చేపడుతున్నారు. ఇప్పటికే 135 కిలోమీటర్ల పొడవునా పైప్‌లైన్లు పూర్తిచేశారు. వాటర్ గ్రిడ్ పనులు కొనసాగుతున్నాయి. గ్రామాల్లో అంతర్గత పైప్‌లైన్‌లు వేయడం, పాతవాటిని పునరుద్ధరించడంతోపాటు కుళాయి కనెక్షన్‌లు మంజూరు చేసే ప్రాజెక్టుకు మాత్రం అంతరాయం ఏర్పడింది. జలజీవన్ మిషన్‌లో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాల్లో 1,489 పనులు చేపట్టాలి. ఇప్పటివరకు 319 పనులను చేశారు. మిగిలిన 715 పనులు పలు దశల్లో ఉన్నాయి. వీటిని చేపట్టాలంటే బిల్లులు మంజూరు చేయాలని కాంట్రాక్టర్‌లు ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా పనులు నిలిపివేశారు. ఏడాది నుంచి కాంట్రాక్టర్లకు రూ.45 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. ఈ బిల్లులు చెల్లిస్తేనే తిరిగి పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేస్తున్నారు. అధికారులు సంప్రదింపులు జరుపుతున్నా వెనక్కి తగ్గడం లేదు. ఇప్పటివరకు జలజీవన్ మిషన్‌లో పనులు చేపట్టడంలో కాంట్రాక్టర్లు ఎటువంటి ఇబ్బందులు పెట్టలేదు. మిగిలిన శాఖల్లో పనులు ఆగినప్పటికి వీరు మాత్రం కొనసాగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి బిల్లులు చెల్లించాల్సి ఉంది.

పుష్కర వెలుగులు

- రూ.25.50 కోట్లతో నాలుగు సబ్ స్టేషన్లు, మూడు ఇంటర్ లింక్ కనెక్షన్ల ఏర్పాట్లు
- ఈ నెలాఖరుకు టెండర్లు.. డిసెంబరుకు పనులు పూర్తి



నరసాపురం, ఏప్రిల్25(ఆంధ్రజ్యోతి): వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాలకు ఈపీడీసీఎల్ పరిధిలో రూ.25.50 కోట్లతో చేపట్టే ఏడు పనులకు ఈ నెలాఖరులోగా టెండర్లు పిలవనున్నారు. వీటిలో రూ.22 కోట్లతో నాలుగు సబ్‌స్టేషన్ల నిర్మాణం, రూ.3.50 కోట్లతో మూడు విద్యుత్ ఇంటర్ లింక్ కనెక్షన్ల పనులు ఉన్నాయి. పుష్క రాలు జరిగే 12 రోజులు ఎక్కడా విద్యుత్‌కు అంతరాయం లేకుండా ఉండేవిధంగా లైన్ల మార్పు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతోపాటు లోఓల్టేజ్ సమస్యను అధిగమించేందుకు అదనపు సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం నాలుగు 33/11 కేవీ సబ్‌స్టేషన్లకు నిధులు ఇచ్చింది. వీటిలో నరసాపురం హౌసింగ్ బోర్డు కాలనీ, యలమంచిలి మండలం వైవీ లంక, జున్నూరు, ఆచంట మండలం అచంట వేమవరంలో వీటిని నిర్మిస్తారు. ఒక్కొక్క దానికి రూ.5.50 కోట్లు ఖర్చు చేయనున్నారు. వేములదీవి నుంచి తూర్పుతాళ్ల వరకు, పోడూరు మండలం కవిటం నుంచి పాలకొల్లు నాగరాజుపేట వరకు, సిద్ధాంతం నుంచి ఆచంట వరకు ఇంటర్ లింకింగ్ లైన్ వేయనున్నారు. ఒక్కొక్క పనికి రూ.1.50 కోట్లు కేటాయించారు. 'ఈ మొత్తం పనులకు నెలాఖరులోపు టెండర్లు పిలిచి, డిసెంబరు నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇవి పూర్తయితే సబ్ డివిజన్‌లో ఎక్కడా లో-ఓల్టేజ్ సమస్య ఉండదు. ఒక సబ్‌స్టేషన్ పరిధిలో కరెంట్ పోయినా.. ఇంటర్ లింకింక్ వల్ల మరో స్టేషన్ నుంచి వెంటనే సరఫరా తీసుకోవచ్చు' అని ఏపీఈపీడీసీఎల్ ఈఈ మధుకుమార్ తెలిపారు.



తణుకు పెట్రోల్ బంకులో డీజిల్ కోసం టిన్నులతో క్యూకట్టిన వాహనదారులు

కొరత.. కంటిన్యూ

డీజిల్ లేక ఆక్వా, వరి రైతుల గగ్గోలు

- రాత్రింబవళ్లూ బంకుల వద్దకు క్యూ..
- అపోహలతో పలువురు వినియోగదారుల నిల్వలు
- సక్రమ సరఫరాకు అధికారుల సన్నద్ధం
- టోకెన్ పద్ధతిపై పంపిణీకి ఆదేశాలు
- ఇంధనం లేక పలుచోట్ల ఆగిన ఆటోలు
- పలుచోట్ల రెవెన్యూ, పోలీసుల తనిఖీలు

(భీమవరం-ఆంధ్రజ్యోతి/న్యూస్ నెట్‌వర్క్)

'గతంలో కూలీలను పెట్టి వరి కోతలు కోయించే వాళ్లం. ఇప్పుడు పూర్తిగా యంత్రాలపై ఆధారపడ్డాం. ఆక్వా చెరువులకు ఆక్సిజన్ కొరత పట్టి పీడిస్తోంది. వీటి నివారణకు డీజిల్ లభించక ఇబ్బందులు పడుతున్నాం' అంటూ జిల్లావ్యాప్తంగా రైతులు వాపోతున్నారు. గడిచిన మూడు రోజులుగా నెలకొన్న డీజిల్ కష్టాలు శనివారం కూడా కొనసాగాయి. ఇంధన కంపెనీలతో ప్రభుత్వం సంప్రదింపులు జరిపినా సరే జిల్లాకు కేటాయింపుల్లో తాత్సారం జరుగుతూనే ఉంది. జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. వరి కోత యంత్రాలకు, రవాణా వాహనాలకు ఇబ్బంది లేకుండా సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. కోత యంత్రాలకు కూపన్‌లు ఇస్తున్నారు. ప్రతి బంకులోనూ డీజిల్ సరఫరాలో పరిమితులు విధించారు. వాహనానికి ఐదు లీటర్లకు మించి సరఫరా చేయడం లేదు. భీమవరం, తణుకు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు, నర్సాపురం పట్టణాల్లోని బంకుల్లో సమస్య అధికంగా ఉంది. డీజిల్‌కు డిమాండ్ ఏర్పడడంతో పలుచోట్ల లీటరుకు అదనంగా రూ.50 పెంచి అమ్మకాలు



సరిపల్లె బంకులో డీజిల్ లేక ఖాళీగా ఉన్న సిబ్బంది

సాగిస్తున్నారు. కొందరు అవసరం లేకపోయినా ముందస్తుగా డీజిల్ కొని నిల్వ చేస్తున్నారు. ఈ క్రమంలో కంపెనీల నుంచి డీజిల్ ట్యాంకు వచ్చిన గంటల వ్యవధిలోనే అమ్ముడుపోతోంది. దాంతో నో స్టాక్ స్టిక్కర్‌లను బంకుల వద్ద అతికిస్తున్నారు.

బంకుల్లో బారులు

- గణపవరం, సరిపల్లె, చినరామచంద్రాపురం, వరదరాజపురం, పిప్పర, మొయ్యేరులోని పెట్రోలు బంకుల్లో రైతులు పెద్ద సంఖ్యలో క్యూ కట్టారు. పగలు రాత్రీ తేడా లేకుండా గడిచిన రెండు రోజులుగా ఇక్కడే వుంటున్నారు. డీజిల్ కొరత కారణంగా మండలంలో చాలా చోట్ల వరి కోతలు నిలిచిపోయాయి. ఆక్వా - మిగతా 8వ పేజీలో..



ఉండి పెట్రోల్ బంక్‌లో డీజిల్ కోసం క్యూ

రైతులకు డీజిల్ కూపన్లు : కలెక్టర్

నరసాపురం టౌన్ : డీజిల్ కొరత కారణంగా రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా కూపన్లు అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నాగరాణి తెలిపారు. ఈ కూపన్ ద్వారా 80 నుంచి 100 లీటర్ల వరకు బంకుల్లో డీజిల్ కొట్టించుకోవచ్చన్నారు. ఇబ్బందులు వుంటే అధికారులకు తెలియజేయాలని కోరారు. నరసాపురం మండలం సీతారాంపురంలో యంత్రాల సాయంతో వరి కోతలు కోస్తున్న రైతులకు కలెక్టర్ డీజిల్ కూపన్‌ను అందించారు. ఆర్డీవో దాసి రాజు, ఆస్పత్రి ఆర్ఎంవో డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ సంతోషికుమారి, తహసీల్దార్ ఐవీవీ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్

భీమవరం టౌన్ : వ్యవసాయ, ఆక్వా రైతులు, వాహనదారులకు డీజిల్, పెట్రోల్ సరఫరాలో తలెత్తే సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు భీమవరం కలెక్టరేట్‌లో 81216 76653 నెంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన దీనిని పరిశీలించారు. బంకులకు డీజిల్, పెట్రోల్ సరఫరా, నిల్వలపై పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అపోహలకు లోనుకాకుండా అవసరమైన మేరకు మాత్రమే ఇంధనాన్ని వినియోగించాలని కోరారు.

డీజిల్ కొరతపై 'పితాని' సమీక్ష

ఆచంట : డీజిల్ కొరతపై రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, దీని నివారణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తెలిపారు. శనివారం ఆయన కలెక్టర్ నాగరాణితో మాట్లాడి సమస్యను వివరించారు. అనంతరం పెనుగొండ, పెనుమంట్ర, పోడూరు, ఆచంట తహసీల్దార్లకు పలు సూచనలు చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

బంకులు స్వాధీనం చేసుకోవాలి : బొలిశెట్టి

తాడేపల్లిగూడెం : డీజిల్ కోసం రైతులు, వాహనదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ స్పష్టం చేశారు. పెట్రోలు బంకులను తహసీల్దార్లు స్వాధీనం చేసుకుని బ్లాక్ మార్కెట్ జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. డీజిల్ కావాల్సిన వారు తహసిల్దార్ వద్ద పేర్లు నమోదు చేసుకుని కూపన్లు తీసుకుంటే డీజిల్ సరఫరా చేస్తారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ఎగుమతులకు దెబ్బ

- మార్గమధ్యలో నిలిచిన మామిడి లారీలు

నూజివీడు టౌన్: నూజివీడు, ముసునూరు, ఆగిరిపల్లి, చాట్రాయి మండలాల్లోని 74 పెట్రోల్ బంకుల్లో డీజిల్ నిల్వలు అడుగంటాయి. దీని ప్రభావం సరుకుల రవాణా రంగంపై పడింది. మామిడి, పామాయిల్ కోతల కాలం కావడంతో వాటి రవాణాకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. నూజివీడు పరిసర ప్రాంతాల నుంచి పశ్చిమ బెంగాల్ సిలిగుడికి వెళుతున్న మామిడి లోడ్ లారీలు శ్రీకాకుళంలో రెండు, అనకాపల్లిలో రెండు, కొవ్వూరులో ఆరు లారీలు నిలిచిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే కోడి పేను ప్రభావంతో భారీగా నష్టపోయిన మామిడి రైతులకు డీజిల్ కొరత మూలికే నక్కపై తాటికాయ పడ్డ చందంగా మారింది. సీడ్ మొక్కజొన్న సమయానికి ఫ్యాక్టరీలకు వెళ్లకపోవడంతో ఆరుదల వచ్చి దిగుబడులు తగ్గుతున్నాయంటూ రైతులు వాపోతున్నారు.

బీపీఎస్‌కు బ్రేక్

- జిల్లాలో 1,756 దరఖాస్తులు పెండింగ్
- అంతవరకు వేచిచూడాలంటున్న అధికారులు

కోర్టులో ఆగస్టు వరకు స్టే పొడిగింపు



మునిసిపాల్టీ	దరఖాస్తులు	ఆమోదించినవి	పెండింగ్
ఆకివీడు	43	14	29
భీమవరం	471	136	335
నరసాపురం	319	29	290
పాలకొల్లు	445	65	380
టీపీగూడెం	346	12	334
తణుకు	401	13	388
మొత్తం	2,025	269	1,756

భీమవరం టౌన్, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): భవనాల క్రమబద్ధీకరణ పథకం (బీపీఎస్) అమలు వచ్చే ఆగస్టు వరకు పెండింగ్‌లో పడింది. ఈ పథకంపై హైకోర్టు ఆగస్టు వరకు స్టే పొడిగించడంతో దరఖాస్తుల పరిశీలన నిలిచిపోయింది. ఈ కారణంగా జిల్లాలోని ఆరు మునిసిపాల్టీల్లో 1,756 దరఖాస్తులు పెండింగ్‌లో పడ్డాయి. పట్టణాల్లో 1985 జనవరి ఒకటో తేదీ నుంచి 2025 ఆగస్టు 31 మధ్య అనధికారిక కట్టడాల క్రమబద్ధీకరణకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం జీవో జారీచేసింది. దీని గడువు గత నెల మార్చి పదో తేదీతో ముగిసింది. దీనిపై హైకోర్టులో కేసు నడుస్తుండడంతో స్టే పొడిగించింది. నాలుగు నెలల తర్వాత కోర్టు ఇచ్చే ఉత్తర్వుల మేరకు బీపీఎస్ భవితవ్యం తేలుతుంది. పట్టణాలో అనధికారిక లే-అవుట్‌ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గడువు రెండు రోజుల క్రితం ముగిసింది. జిల్లాలో పెండింగ్‌లు ఎక్కువగా వున్న నేపథ్యంలో గడువు పెంచుతారని అధికారులు ఆశించారు. గడువు ముగిసి రెండు రోజులైనా ఎలాంటి ఉత్తర్వులు వెలువడలేదు. శుక్రవారం సాయంత్రం మంత్రి నారాయణ నిర్వహించిన సమీక్షలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను తక్షణం పరిష్కరించాలని సూచించారు.

రేపటి నుంచి గోదావరి మండలి సలహా సమావేశాలు

పెనుమంట్ర, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): ఐదు జిల్లాల రైతుల సమస్యలు తెలుసుకుని, తదుపరి పరిశోధన, విస్తరణ కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు ఈ నెల 27, 28 తేదీల్లో మార్టేరు ప్రాంతీయ వరి పరిశోధన స్థానంలో గోదావరి మండలి సలహా సమావేశాలు జరుగుతాయి. ఈ విషయాన్ని గోదావరి మండలి సహ పరిశోధన సంచాలకుడు డాక్టర్ టి.శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమానికి ఆచార్య ఎన్‌జీ రంగా విశ్వ విద్యాలయ అధికారులు, కలెక్టర్ నాగరాణి హాజరవుతారన్నారు.

ఉసురు తీసుకున్న ప్రాణదాత



భీమవరంలో వైద్యురాలి ఆత్మహత్య

■ 7లో..

భారీ వాహనాలకు అనుమతి లేదు

- ఏలూరు నగర శివార్లలో ట్రాఫిక్, ఈ-బీట్ పోలీసుల గస్తీ

ఏలూరు క్రైం, ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి):ఏలూరు నగరంలోకి ఉదయం ఎనిమిది నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు భారీ వాహనాలకు అనుమతి లేదని జిల్లా ఎస్పీ కేపీఎస్ కిశోర్ ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలు మీరి ప్రవేశిస్తే వాహన యజమానులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు శనివారం నగరానికి వచ్చే అన్ని మార్గాల శివార్లలో ట్రాఫిక్, ఈ-బీట్ పోలీసులు గస్తీ నిర్వహించారు. టిప్పర్లు వస్తే వెనక్కు పంపించారు. నగరంలో గతంలో టిప్పర్ల వల్ల అనేక ప్రమాదాలు జరిగాయి. ఇష్టానుసారం భారీ వాహనాలు ప్రవేశిస్తున్నాయి. ట్రాఫిక్ రద్దీ ఎక్కువైంది. 23వ తేదీ రాత్రి మాదేపల్లి రోడ్డు సుంకరవారి తోట బ్రిడ్జి వద్ద ఒక లారీ సైకిలిస్టును ఢీకొనడంతో మృత్యువాతపడ్డాడు. ల్యాబ్ టెక్నీషియన్ చదువుతున్న ఇద్దరు విద్యార్థులు 24 ఉదయం మోటారు సైకిల్‌పై ఏలూరు ప్రభుత్వాసుపత్రికి వస్తుండగా ఫిల్‌హౌస్‌పేట వద్ద లారీ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. దీనిపై స్థానికులు తమ ప్రాంతంలోకి భారీ వాహనాల రాకపోకలు నిషేధించాలని, స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలని నిరసిస్తూ రాస్తారోకో నిర్వహించారు. వన్‌టౌన్ సీఐ జి.సత్యనారాయణ వారితో మాట్లాడి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం నుంచి నగరంలో ట్రాఫిక్ ఆంక్షలను విధిస్తూ చర్యలు తీసుకున్నారు. డీఎస్పీ శ్రావణ్‌కుమార్ పర్యవేక్షణలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు మోటారు వాహన చట్టం ప్రకారం ట్రాఫిక్ నిబంధనలను అమలు చేయడానికి చర్యలను తీసుకున్నట్లు తెలిపారు. లైసెన్సు లేకుండా వాహనాలను నడిపితే ఐదు వేలు, హెల్మెట్ లేకుంటే రూ.1,000, ట్రిపుల్ రైడింగ్‌కు రూ.1,000, ప్రమాదకరమైన డ్రైవింగ్‌కు మొదటిసారి రూ.1,500, రెండోసారి పది వేల రూపాయలు జరిమానా విధిస్తామన్నారు.



ఏలూరు నగరంలోకి వస్తున్న లారీని వెనక్కి వెళ్లాలని సూచిస్తున్న ట్రాఫిక్, ఈ-బీట్ పోలీసులు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ. వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 80994 44378
ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు: 96669 09050.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) / రూల్ 9(1) కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖాచేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద తెలిపిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువన తెలిపిన తనఖా ఆస్తి/ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయబడినది మరియు నియమ నిబంధనలు దిగువ పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు : 1) శ్రీ రుద్దరాజు వెంకట హరి కృష్ణం రాజు, తండ్రి : శ్రీ రుద్దరాజు అప్పల రాజు, ఫ్లాట్ నెం.403, కృష్ణ ప్రియ టవర్స్, నారాయణ స్కూల్ పక్కన, ఆదర్శ్ నగర్, భీమవరం-534201, పశ్చిమగోదావరి జిల్లా. మరొక చిరునామా : డి నెం. 2-22-310/242C, ఫ్లాట్ నెం.101, నిత్యస్ ప్రైడ్ అపార్ట్‌మెంట్, అడ్డా గుట్ట సొసైటీ, విజేత డిగ్రీ కళాశాల దగ్గర, JNTU ఎదురుగా, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072. మరొక చిరునామా : ఆర్ ఎస్. నెం.579/1E, ఫ్లాట్ నెం.4, డి. నెం. 25-9-225, వార్డు నెం.29, ప్రకాష్ నగర్, గొల్లవానితిప్ప రోడ్, భీమవరం మండలం, భీమవరం-534 202, పశ్చిమగోదావరి జిల్లా. 2) శ్రీమతి రుద్దరాజు కృష్ణవేణి, భర్త : వెంకట హరి కృష్ణం రాజు, ఫ్లాట్ నెం.403, కృష్ణ ప్రియ టవర్స్, నారాయణ స్కూల్ పక్కన, ఆదర్శ్ నగర్, భీమవరం-534 201, పశ్చిమగోదావరి జిల్లా. మరొక చిరునామా : డి నెం.2-22-310/242C, ఫ్లాట్ నెం.101, నిత్యస్ ప్రైడ్ అపార్ట్‌మెంట్, అడ్డా గుట్ట సొసైటీ, విజేత డిగ్రీ కళాశాల దగ్గర, JNTU ఎదురుగా, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500 072. మరొక చిరునామా : ఆర్ ఎస్. నెం.579/1E, ఫ్లాట్ నెం.4, డి. నెం. 25-9-225, వార్డు నెం.29, ప్రకాష్ నగర్, గొల్లవానితిప్ప రోడ్, భీమవరం మండలం, భీమవరం-534202, పశ్చిమగోదావరి జిల్లా.

డిమాండ్ నోటీసు తేది: 13.01.2025, డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: రూ.31,24,773/-
ప్రస్తుత బకాయి మొత్తం : తేది.20.04.2026 నాటికి రూ.37,75,063.19/- + తేది.21.04.2026 నుండి భవిష్య వడ్డీ మరియు అన్ని ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

స్థిరాస్తి వివరములు

శ్రీ రుద్దరాజు వెంకట హరి కృష్ణం రాజు, తండ్రి : శ్రీ రుద్దరాజు అప్పల రాజు గారు తనఖా ఉంచిన స్థిరాస్తి రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 6498/2018, తేది.24.10.2018 ఉమ్మడి సబ్-రిజిస్ట్రార్, భీమవరం నందు రిజిష్టర్డ్ చేయబడినది : ఆంధ్రప్రదేశ్-534202, పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం S.R.O. పరిధి మరియు భీమవరం మున్సిపల్ ఏరియా, గొల్లవాని తిప్ప రోడ్, ప్రకాష్ నగర్, వార్డు నెం.29, ఆర్ ఎస్ నెం. 579/1E నందు విస్తీర్ణం ఎ. 2-02 సెంట్లులోని విస్తీర్ణం ఎ. 0-45 సెంట్లులోని విస్తీర్ణం 163.33 చ॥గ॥లులోని ఫ్లాట్ నెం.4 తో ఉన్న స్థలం నందు కొత్తగా నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ భవనం డి నెం.25-9-225, ఎలక్ట్రికల్ సర్వీస్ HSC నెం.061155 తో శ్రీ రుద్దరాజు వెంకట హరి కృష్ణం రాజు, తండ్రి : శ్రీ రుద్దరాజు అప్పల రాజు గారికి చెందినది. డాక్యుమెంట్ నెం. 6498/2018, తేది.24.10.2018 ప్రకారం హద్దులు స్థలం హద్దులు: తూర్పు: 30 అ॥ల వెడల్పు రోడ్డు - 30'-00", దక్షిణం: ఫ్లాట్ నెం.15 లోని దంతులూరి లక్ష్మి గారి స్థలం - 49' - 00", పడమర: ఫ్లాట్ నెం.08 లోని దంతులూరి లక్ష్మి గారి స్థలం - 30'- 00", ఉత్తరం: ఫ్లాట్ నెం.03 లోని దంతులూరి సత్య సూర్యనారాయణ రాజు గారి స్థలం - 49'-00". తెలిసిన ఋణభారములు: - లేవు-

రిజర్వు ధర : రూ.35,15,000/- ధరావత్తు : రూ.3,51,500/- బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఇ-వేలం తేది : 13-05-2026 సమయం: ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది 27-04-2026 నుండి తేది 12-05-2026 వరకు ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు :

(1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎమ్.డి. వేలం వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/bidder-registration & https://www.baanknet.com మరియు టోల్ ఫ్రీ నెంబర్లు +91 - 8291220220, మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
(2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు / అదనపు స్టాంపు డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మొదలగునవి మరియు చట్ట పరమైన / నాన్ స్టేట్యూటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
గమనిక-1: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం తేదీలో PSB Aliance యొక్క వెబ్సైట్ https://baanknet.com నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను.
గమనిక-2: ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ. 50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం. 16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజనల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంక్ వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 20.04.2026, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా